ChimataMusic.com
Patha Patala Parnasala

# శారదా.. నను చేరగా

చిత్రం: శారద (1973)

పాడినవారు: రామకృష్ణ

సంగీతం: చక్రవర్తి

గీత రచయిత: సి. నారాయణ రెడ్డి

---

పల్లవి:

శారదా.. నను చేరగా

శారదా.. నను చేరగా

ఏమిటమ్మా సిగ్గా.. ఎరుపెక్కే లేతబుగ్గా

ఏమిటమ్మా సిగ్గా.. ఎరుపెక్కే లేతబుగ్గా

ఓ.. శ్రావణ నీరదా.. శారదా

ChimataMusic.com
Patha Patala Parnasala

శారదా.. నను చేరగా

ఏమిటమ్మా సిగ్గా.. ఎరుపెక్కే లేతబుగ్గా

ఓ.. ఏమిటమ్మా సిగ్గా.. ఎరుపెక్కే లేతబుగ్గా

చరణం 1:

ఏమి రూపమది.. ఇంద్ర చాపమది

ఏమి కోపమది.. చంద్ర తాపమది

ఏమి రూపమది ఇంద్ర చాపమది.. ఏమి కోపమది చంద్ర తాపమది

ఏమి ఆ హొయలు!

ఏమి కులుకు.. సెలయేటి పిలుపు.. అది ఏమి అడుగు.. కలహంస నడుగు..

హోయ్.. ఏమి ఆ లయలు!

కలగా కదిలే ఆ అందం.. కలగా కదిలే ఆ అందం

కావాలన్నది నా హృదయం.. కావాలన్నది నా హృదయం

ఓ.. శ్రావణ నీరదా.. శారదా

శారదా.. నను చేరగా.. శారదా.. నను చేరగా

ఏమిటమ్మా సిగ్గా.. ఎరుపెక్కే లేతబుగ్గా

ఓ.. ఏమిటమ్మా సిగ్గా.. ఎరుపెక్కే లేతబుగ్గా

<u>చరణం 2:</u>

నీలి కళ్ళలో.. నా నీడ చూసుకుని

పాల నవ్వులో.. పూలు దోచుకుని

నీలి కళ్ళలో నీడ చూసుకుని.. పాల నవ్వులో పూలు దోచుకుని..

ChimataMusic.com

పరిమళించేనా!

చెండువోలే.. విరిదండవోలే.. నిను గుండె కద్దుకుని.. నిండు ముద్దు గొని..

పరవశించేనా!

అలలై పొంగే అనురాగం.. అలలై పొంగే అనురాగం

పులకించాలీ కలకాలం.. పులకించాలీ కలకాలం

ఓ.. శ్రావణ నీరదా.. శారదా

శారదా.. నను చేరగా.. శారదా.. నను చేరగా

ఏమిటమ్మా సిగ్గా.. ఎరుపెక్కే లేతబుగ్గా

ఓ.. ఏమిటమ్మా సిగ్గా.. ఎరుపెక్కే లేతబుగ్గా.. అహా.. ఓహో..అహా